# ఎంజాయ్ !

హౌస్ఓనర్ వైఫ్.... కత్రినా కైఫ్! మత్తెక్కించే శరీరంలో వొంపు సొంపులు... కసక్కు మనిపించే చూపులు.. మిల మిలా మెరిసే మేలిమి బంగారుఛాయ... ఓహ్!... బ్రహ్మ అందాన్నంతా శ్వేతలోనే పొదిగేడేమో అన్పిస్తుంది.

ప్రవరాఖ్యుడైనాసరే శ్వేతను ఓ సారి చూస్తే ప్లాట్ అయిపోవలసిందే!

లిప్‌స్టిక్ కలర్స్ పూటకోరకం... హెయిర్‌స్టైల్ రాజుకో పద్ధతి.... ఆమె కట్టేగంటకోచీరె... సన్నటి వానపాము పిల్లల్లాంటి కత్తిరించిన కనుబొమలు... ఆపిల్ వంటి చెక్కిళ్లు... పైట చాటు నుండి చూపరులకు నోరూరిస్తూ తొంగి చూచే చునుదోయి... పొడవైన అందమైన కాళ్లు... పాదాలు... నఖశిఖపర్యంతం ఒకే సారి వర్ణించటం ఎవరితరమూ కాదు.

ఇంద్ర లోకపు సౌందర్యరాసులైన రంభ ఊర్వశి మేనకలు సైతం ఆమె ముందు బలాదూర్! నో... నో... దిగతుడుపేనని ఒక్కమాటలో చెప్పకతప్పదు.

ప్రపంచ సుందరులు సైతం శ్వేత బ్యూటీకి సాటి రాదు. శ్వేత శరీరపు కొలతలే వేరు... భిన్నమైనవిగా కన్పిస్తూ అందరినీ ఆకర్షించగలవ్.

బంజారాహిల్స్‌లో.... ఓ వెయ్యి గజాల స్థలంలో లేటెస్ట్‌మోడల్లో విదేశీ ఆర్కిటెక్‌ను పిలిపించి కట్టించిన బంగళా.. ముందు లాను... ఒక వేపు స్విమ్మింగ్‌పూల్, వెనగ్గా అవుట్‌హౌస్... గేటు ముందు సెంట్రీ.... చుట్టూ వున్న పూల మొక్కలు.. చెట్లు... గ్రీన్ లాన్ మెయిన్‌టెయిన్ చేయటానికి ప్రత్యేకంగా తోటమాలి... రెండు బెంజికార్లు... బంగళాలో నౌకరు... కుక్క... రెండు బొచ్చు కుక్కపిల్లలు ఇదీ అమెస్టేటస్!

యావదాస్తీ శ్వేతదే! బంగారు పిచ్చుక! పి.జి. చదివే డేస్‌లో జాకబ్‌ని లవ్వాడి మతాంతర మేరుజ్ చేసుకుంది. కోట్లకు పడగలెత్తిన డాడీ సడన్‌గా ప్లేన్ యాక్సిడెంట్లో పోవటంతో తనపరమైన యావదాస్తినీ... వ్యాపారాలను జాకబ్‌ను చూసుకోనుంది శ్వేత. తన బర్డన్ దించేసుకుంది.

టోటల్‌గా లైఫ్ ఎంజాయ్ చేయాలనేదే శ్వేత అభిలాష! ఇప్పుడుతానొక ఫ్రీబర్డ్!

ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్విమ్మింగ్ పూల్‌లో హాయిగా ఈతకొడుతూ హేపీ హేపీగా గడిపేస్తుంది.

జాకబ్ దేశాలు పట్టి తిరుగుతున్నా శ్వేతకు బాధ లేదు.

'శ్వేత అంతస్తుకి నేను తగను. ఆమె స్టేటస్ ముందు నేనొక బెగ్గర్ లాంటి వాడిని! ఆమె అందం ముందు నేనొక దిష్టిబొమ్మ లాంటి వాడినే కావచ్చు! అయినా ఆమె అంటే నాకు లైకింగ్.

ఆమెతో చనువుగా మాట్లాడగల ధైర్యం ఆ బంగళాలో ఎవరికీ లేదు. ఏడాదిగా అవుట్ హవుస్‌లో వుంటున్నా కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే శ్వేతకి ఎదురు పడ్డాను.

శ్వేత పొగరుబోతు! మిత భాషి. పై పెచ్చు బ్యూటీక్వీన్... కోట్లకి అధిపతి.... అలాంటి ఆమె వేపు కన్నెత్తి చూడగల అర్హత నాకు లేదని తెల్సు. అయినా ఆమె పట్ల నాలో ఆరాధన భావం! ఓ లైంకింగ్. ఆమె నన్ను మేగ్నెట్‌లా ఆకర్షిస్తున్నది.

బికినీ డ్రెస్ వేసుకుని స్విమ్మింగ్ పూల్‌లో శ్వేత స్విమ్ చేస్తున్నప్పుడు... నీరెండలో వళ్లు ఆరబెట్టు కుంటున్న క్షణాల్లో దూరం నుండి ... ఆమె గమనించకుండా... శ్వేతలోని అందాలను... వొంపుసొంపులను చూస్తూ.... నన్ను నేను మర్చిపోతూ ఊహల్లో తెలిపోతూంటాను. ఇదినా వీక్నెస్సే కావచ్చు! కాదనను బట్... ఐ లైక్ శ్వేత!

ఆరాధనకు అంతరాలుండవనినా అంతరాత్మ ప్రబోధిస్తూంటుంది.అందుకే రెండోకంటికి తెలీకుండా శ్వేత అందచందాలను దూరంగావుంటూనే కళ్లతో అస్వాదించటానికి అలవాటు పడ్డాను.

శ్వేత నా ఆరాధ్య దేవత! నా కలల రాణి!!

'సీ అండ్ ఎంజాయ్...' సామెత నాపట్ల రుజువైంది.

★★★★★

ఎప్పుడూ హుషారుగా చలాకీగ వుండే శ్వేత మేడమ్ కొన్నాళ్లుగా నిరుత్సాహం ఆమె వదనంలో దోబూచు లాడటం గమనించాను. గ్లామర్ తగ్గినట్టనిపించింది. స్విమ్మింగ్ కూడా రోజూ చేయటం లేదు.

కారణాల కోసం ఎంత వెదికినా... ఆలోచించినా అంతుబట్టలేదు.. నేత్ర పర్వంగా ఆమె హొయలు పరికించగల అవకాశం తగ్గింది.

ఆమెను అడిగి తెల్సుకోగల చొరవ.ధైర్యం తనకు లేకపోవటంతో... ఏదో నెపంతో ఒక్కసారి బంగళాలోకెళ్లి శ్వేతని కల్సుకుని చూస్తూ తృప్తి పడాలనే కోరిక కల్గింది నాలో...

బంగళాలో ఎన్ని గదులున్నాయో కూడా తెలీని నేను ఇప్పుడు సాహసంతో లోపలికి వెళ్లటమా?

ఎందుకొచ్చావని శ్వేత ప్రశ్నిస్తే తికమకపడాల్సి వస్తుంది. సరైన కారణం చెప్పలేక పోతానేమోనే భీతి నన్నావహించింది.

అంతరాత్మలో అధైర్యాన్ని లోలోనే తొక్కి పట్టి మెల్లగా బంగళా లోపలికెళ్లాను.

అదొక అంతఃపురంలా అత్యంత రమణీయంగావుంది. హాల్లో అన్ని వైపులా తైలవర్ణ చిత్రాలు. సెమీన్యూడ్ ఫోటోస్ వేలాడుతూ కన్పించటంతో భార్య భర్తల టేస్టేమిటో బోధపడింది.

నేల మీద పరచిన ఖరీదైన కాశ్మీర్ తివాచి. కలర్‌ఫుల్ కర్టెన్స్..కాస్లీ ఫర్నిచర్‌తో ఎంతో రిచ్‌గవుంది.

నాలో ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్ నన్ను కలవర పెడుతున్నా..నా కళ్లు శ్వేత కోసమే అన్ని వైపులా గాలించినయ్. ఆమె కాలికి వేసుకునే షూ అంత ఖరీదు చేయని నేను ఆమె కోసం తాపత్రయ పడటం.... నా తెలివి తక్కువ తనానికి నాలోని పేరాశకు పరాకాష్ఠమోన్పించింది.

నన్ను గమనించిన నౌకరు... మేడమ్‌గారు మేడ మీదున్నారు. పైకి అలా మెట్లెక్కి వెళ్లండి అంటూ గైడ్ చేయటంతో కొంచెం ధైర్యాన్ని కూడగట్టుకుని మెల్లగా పిల్లిలా మెట్లెక్కుతూ... పైకి చేరుకున్నాను.

నేను రావటం గమనించిన శ్వేత 'కమ్ మిస్టర్ నవనీతరావ్' ఆహ్వాన పూర్వకంగా అనటం నన్ను తన్మయపరచింది.

మృదువైన ఆమె పిలుపుకి కరిగిపోయాను. మాటల్లో ఆప్యాయత నన్ను అబ్బురపరచింది.

'అలా కూర్చోండి!... నిలబడటానికి నువ్వీ బంగళాలో సర్వెంట్‌వి కాదు' నన్ను ఎగాదిగా పరికిస్తూ అంది శ్వేత.

ఆమె మాటల్లో ఎంతటి ఆప్యాయత?.. ఎంతటి అభిమానం?!

సోఫాలో ఒదిగి కూర్చున్నాను.

'నీపేరునాకు బొత్తిగా నచ్చలేదు... మగాడివై యుండి మృదువుగా వుండే నవనీతరావ్ పేరేమిటి?... కళ్లు పెద్ద చేసి కనుబొమలెగరేస్తూ అంది.

నాకు నోరు పెగల్లేదు.

'అవునూ... రోజు నువ్ జిమ్‌కెడతావా? హెల్దీగా... ఏక్టివ్‌గా... బిగుతైన శరీరం చూస్తుంటే తెలుస్తోంది. యామైరైట్..'

అమె ఎక్స్‌పెక్టేషన్‌కి సన్నగా నవ్వాను. నేనొచ్చింది శ్వేతని కళ్లారా తనివి తీరా చూడాలని.. చూచి ఆనందించాలని! తీరా వచ్చాక సిగ్గుతో తలెత్తి శ్వేత ముఖంలోకి చూడగల ధైర్యలేక పోయింది. బహుశా... అది నాలో వున్న పిరికితనం కావచ్చు అనుకున్నాను.

'టీపాయ్ మీదున్న మేగజైన్ అందుకోవాలనే ప్రయత్నంలో శ్వేత ముందుకు వంగటంతో పైట జారింది. ఆమె వక్షోజాల పొంగు నన్ను పరవశుడ్ని చేసింది. ఆమె ఎదకేసి చూస్తూ

చలనం లేకుండా కొద్ది క్షణాలుండిపోయాను.

శ్వేత నిజంగా భువనైక సుందరే! ఇలాంటి ఈమెను భార్యగా పొందగలిగిన జాకబ్ ఎంతటి అదృష్టవంతుడో అన్పించింది.

నడి వయసులో కూడా ఆమెలో ఎంతటి బిగువు? ఎంతటి ఆకర్షణ? వాడని సంపెంగలా... నలిగిపోని మల్లియలా అవుపించింది. ఆమె శరీరాన్నుండి సెంటు వాసనల ఘుమఘుమ నన్ను పరవశుడ్ని చేసింది. నన్ను నేను నిగ్రహించుకోవడానికి యాతనపడ్డాను.

నన్ను మాట్లాడ నివ్వకుడా... ఎందుకొచ్చావని ప్రశ్నించకుండానే..! 'సార్‌కి ఇల్లు... ఇంట్లో నేను అక్కర్లేదు. ఎప్పుడూ దేశాలు పట్టి తిరుగుతూంటాడు. ఇంత పెద్ద బంగళాలో నా వంటరి తనాన్ని జాకబ్ గమనించడు. అతను అదోటైప్..' చెప్పుకుపోతోంది.

అంటే... శ్వేత అందం అడవికాచిన వెన్నెలన్న మాట?

'పేరుకు మాది లవ్ మారేజి.అయినా మధ్య ప్రేమ అనురాగం... ఏ ఒక్క రోజూ మొలకెత్తలేదు...

నేను శ్వేతకి ఏమీ కాను. అయినా ఆమె పర్సనల్ విషయాలు నాతో అంత ఓపెన్‌గా మాట్లాడటానికి సాహసిస్తున్నది అంటే...ఆమె ఎదలో ఏదో మాటలకందని బడబాగ్ని... దావానలం ఆమె జీవితాన్ని కాల్చి వేస్తోందన్నమాట...

'జాకబ్‌ని లైఫ్ పార్ట్‌నర్‌గా చేసుకుని చాలా పెద్ద తప్పుచేసాను. నా తప్పు దిద్దుకోలేక పోతున్నాను..?

శ్వేత మాటల లోతుల్లోకెళ్లి ఆలోచించడం మొదలైంది. నేనుకోరిన విధంగా లైఫ్ ఎంజాయ్ చేయలేక పోతున్నాను అంటూ మనసు విప్పి సిగ్గు విడిచి తనతో చెప్పటమేమిటి? అంతా ఆశ్చర్యంగానూ... అయోమయంగానూ వుంది.

జీవితంలో ఘోరవైఫల్యం చెందినట్టు అన్పించినయ్ శ్వేత మాటలు. ఆమె ఎదుట.. చెప్పేది వింటూ ఇంకా అలాగే కూర్చోవటానికి నా మనసొప్పలేదు.

లేచి నిలబడ్డాను.

'మిస్టర్ నవనీతరావ్!-రాత్రికి నువ్వోసారి బంగళాకి రా.. నీతో చాలా విషయాలు మాట్లాడాలి...' శ్వేత స్వరంలో ఆర్ద్రత చోటు చేసుకుంది. ఆమె మాటల్లో ఆవేదన బాధ నిండివుంది. కళ్లల్లో నీరు తొణికిసలాడటం గమనించాను.

తలూపి గిర్రున వెనక్కు తిరిగి అవుట్ హౌస్ కొచ్చేశాను.

ఆరోజు సన్డేకావటాన వంటచేయతల్చుకోలేదు. ఏదైనా రెస్టారెంట్‌కెళ్లి కడుపు నిండా

తినిరావాలన్పించింది.

వెనుతిరగి వచ్చినా... శ్వేత నోటి నుండి వెలువడిన మాటలే నన్ను హంట్ చేస్తున్నాయ్. ఆమె గురించే ఆలోచన!

నన్ను రాత్రి బంగళాకు ఎందుకు రమ్మన్నట్టు?-ఛ! శ్వేత గురించి తప్పుగా ఆలోచించ కూడదు. కట్టుకున్నవాడి ఆదరాభిమానాలకు... ప్రేమకి తను దూరమైందనే అసంతృప్తి ఆమె మాటల ద్వారా ద్యోతకమైనయ్.

బాధలో వున్నప్పుడు సాటివారితో కష్టాలు చెప్పుకుంటే మనసు తేలికపడుతుందనే భావనతో నన్ను మళ్లీ ఆహ్వానించిందేమో?

రాత్రికి వెళ్లటమా... వెళ్లక పోవటమా?-వెళ్లకుంటే శ్వేత ఆగ్రహానికి నేనుగురి కావలసివస్తుంది. తీరా వెళ్లేక పరిస్థితెలావుంటుందో?

నాలో కలవరపాటు ఆందోళనలు

ఇంతలో నౌకరు నాగన్న చేతిలో మీల్స్ కేరియర్‌లో లోనికొచ్చి 'అమ్మగారు భోజనం పంపారు' అనేసి కెరియర్ పెట్టి వెళ్లాడు.

ఎప్పుడూ లేనిది ఈ రోజు బంగళానుండి తనకెందుకు కేరియర్ వచ్చినట్టో నాకు బోధపడ్లేదు.

ఇక ఆలోచించటం మాని... కేరేజి ఓపెన్ చేసి చూశాను. అన్నీ స్పెషల్ అయిటమ్సే! చికెన్ కర్రీ! ఫిష్ ఫ్రై...రొయ్యల వేపుడు.. పప్పు...పులుపు... ఓహ్! అన్ని వెరైటీస్ చూచి ఆశ్చర్య పోయిన నేను తినటానికి వుపక్రమించాను.

ఊహల పల్లకిలో విహరిస్తున్న నాకు టైమ్ ఎంత ఫాస్ట్‌గా గడిచిందో కూడా తెలీలేదు.

రాత్రి పదిగంటల వేళ...రూమ్‌కి తాళం పెట్టి బంగళాలో కెళ్లాను.

'అమ్మగారు బెడ్‌రూమ్‌లో వున్నారు. మేడ మీదకెళ్లి కుడివైపు తిరిగితే చివరి మూడో గదే వారిది. నౌకరు నాగన్న ఎదురై చెప్పాడు.

బెడ్‌రూమ్ దగ్గర కెళ్లి మెల్లగా తలుపు కొట్టాను. లోపల గడియపెట్టిలేదేమో తలుపు మెల్లగా తెరుచుకుంది.

గది నిండా వెన్నెలపరిచినట్టుంది. నీలి రంగు లైటింగ్‌లో శ్వేత మెరిసిపోతూ గంధర్వకన్యలా..' అతి పలుచటి నైటీగౌన్లో దర్శనమిచ్చింది. ఆమె చేతిలో షాంపెయిన్ గ్లాసు... కళ్లల్లో కైపు కన్పించటం చూచి నిర్ఘాంత పోయాను.

విశాలమైన బెడ్‌రూమ్‌లో డబుల్ కాట్‌బెడ్ కప్‌బోర్డులో ఫారిన్ లిక్కర్ బాటిల్సు... ఎ.సి. గది కావటంతో గదిలో వీచే చల్లని గాలి నన్ను దూరతీరాలకు లాక్కెళ్లింది.

'కమాన్ మైడియర్... అవునూ నిన్నేమని పిలవాలి? ఫ్రెండూ అనా?.. హీరో అనా... '
దగ్గరగా వస్తూ అంది నేను బెడ్‌రూమ్ తలుపుతోసుకు లోనికి వెళ్లగానే.

'నీ పేరు నవనీతం! నవనీతం అంటే వెన్నపూస'! సమీపించి చేయి పట్టుకుని మంచం వేపు నడిపించింది.

శ్వేతకర స్పర్శతో నా వళ్లు ఝుల్లుమంది. శరీరంలో కరెంట్ ప్రసరించినట్టన్పించింది. నా వంట్లో వేడి నెత్తురు వుద్రేకపడింది.

ఆమె చనువుకి ఆశ్చర్యపోయాను.

అలానోరెళ్లబెట్టకు డియర్! నువ్వు నాకు సరైన జోడి అన్పించింది...' నా పెదాలకు తన చేతిలో వున్న షాంపెయిన్ గ్లాసు తాకిస్తూ అంది.

'నేనా? ..మీజోడీనా... మీ కంటే వయసులో చిన్నవాడిని...' అన్నాను.

'డోన్టాక్ రబ్బిష్! నీ దొంగ ఆకలి చూపులు నేనెరగనివి కావు నవనీతం' నా వళ్లంతా సూదుల్లా గుచ్చుకునేట్లు చూచే నీ చూపుల్లో అర్థం గ్రహించాను. అవకాశం కోసం నిరీక్షిస్తున్నాను.

శ్వేతకి మైన్డ్ రీడింగ్ కూడా వచ్చున్నమాట! నా మనసులో ఆలోచన్లను సైతం పసిగట్ట గలిగిందంటే... ఆలోచన్లో పడ్డాను.

'డోన్టబీ ఎఫ్రైడ్! ఇక్కడ నీ కొచ్చినభయమేంలేదు. జాకబ్‌కి శృంగారం బొత్తిగా తెలీదు. నా దృష్టిలో వాడొక మగాడేకాదు. అదేనా బేడ్‌లక్! మీది మీది కొచ్చి నా వంటికి శ్వేత శరీరాన్ని తాకించింది.

శ్వేత చొరవతో కూడిన చర్యలను అడ్డుకోలేని శక్తి కోల్పోతున్నానన్పించింది.

'నా బతుకు నిస్సారంగా..నిస్తేజంగ గడుస్తోంది. నన్నపార్థం చేసుకోకు. నేనూ కోరికలున్న మనిషినే...' నన్ను చుట్టేసుకుంది.

ఇద్దరం మంచం మీద వాలిపోయి దొర్లుతున్నాం!

నా వంటి వేడికి శ్వేత వెన్నెలా కరిగిపోతూ చెప్పలేని హాయిని ఆస్వాదిస్తున్నట్టన్పించింది.

ఆరాటాన్ని... కోరికనూ తీర్చుకునే ప్రయత్నంలో సుతారంగా పెనుగులాడుతున్నాం...

ఆ మధురక్షణాలని ఛేదిస్తూ తలుపునెట్టుకు బెడ్‌రూమ్‌లోకొచ్చాడు జాకబ్.

మా ఇద్దరినీ బెడ్ మీద నగ్నంగా చూశాడు.

'సారీ శ్వేతా... మీ శృంగార రసాస్వాదనను అంతరాయం కలిగించాను... బీహేపీ...గో ఎహెడ్.. ఎంజాయ్ చెయ్... అనేసి తక్కున బైటికివెళ్లిపోయాడు.

'అతని ఔదార్యానికి ఆశ్చర్యపోకు నవనీత్! వాడొట్టి అన్‌ఫిట్ ఫెలో అని మేరేజ్ అయిం తర్వాత తెల్సుకున్నాను. ఏం చేయను. ప్రేమించిన నేరానికి.. పెళ్లాడేక విడిచిపెట్టలేక పోయాను. వాడు నా మరో పెట్‌డాగ్... దట్సాల్.. వాడి బలహీనత వాడికి తెలుసు కనకే తోకాడించుకుంటూ నిష్క్రమించాడు. కమాన్ డియర్...డోన్ట్ వేస్ట్ అవర్ ప్రషస్ టైం...

ఆ మాటలకి నా శరీరం పంకించింది. భయంతో వణికాను. హే భగవాన్.. ఇలాంటి వాళ్లూ వుంటారాని మనసులో గొణుక్కున్నాను.

నే చేస్తోంది తప్పోరైటో... ఆక్షణంలో శ్వేతకి మరింత దగ్గరయ్యాను.

'నాలోని జంకు దూరం చేసుకున్న నేను శ్వేత...నా బాహుల్లో యిమిడిపోతూ నలిగిపోతున్నందుకు అనకొండలా ఆమెను చుట్టేసుకుని నాలో నేను సంబరపడ్డాను. ఈ మధుర క్షణాల కోసమే నేను ఎంతో కాలంగా ఎదురు చూసింది. కలలు కన్నది... నా ఆశ ఫలించినందుకు నాలో తృప్తి మిగిలింది.

-:(సమాప్తం):-

*("స్వాతి వీక్లీ" సరసమైన కథల పోటీకి పంపగా సెలక్ట్ కాని కథ)*